క్లుప్తంగా

సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సాదాబైనామా దరఖాస్తులను సోమవారం తహసీల్దార్ విజయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్ఐ బక్కి అర్జున్, ఏఆర్ఐ తూలూరి లోకేష్, కార్యదర్శి బాపునాయక్, జీడి ఆనందం, దారం రాజు, జీపీవో మేకల మల్లేశ్ తదితరులు ఉన్నారు.

ఏలేందర్‌కు అవార్డు



జనగామ రూరల్: ఆలేరు సెక్షన్‌లో రైల్వే ట్రాక్ మెయింటేనర్‌గా విధులు నిర్వహిస్తున్న దేవరాజు ఏలేందర్ సోమవారం సికింద్రాబాద్‌లో డీఆర్‌ఎం నుంచి ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. కీమాన్ 3బిగా పనిచేస్తున్న ఏలేందర్ ఆగస్టు నెలలో వెల్డింగ్ క్రాక్‌ను గుర్తించి ప్రమాదాన్ని నివారించేందుకు సకాలంలో తీసుకున్న చర్యకు ఈ అవార్డు లభించింది.

బహుమతుల అందజేత



పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకల్లో అలంకారప్రాయంగా బతుకమ్మను పేర్చిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి భాష బోయిన కళమ్మ, రెండో బహుమతి కమ్మగాని రేణుక, మూడో బహుమతి చిలుకమారి విజయలక్ష్మి గెలుపొందారు. పద్మశాలి రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షుడు డాక్టర్ మేడరాపు సుధాకర్, నాయకులు పెనుగొండ రమేశ్, చిలుకమారి వెంకటేశ్వర్లు, సోమేశ్వర్, పెనుగొండ వెంకటేశ్వర్లు, కామారుపు సునీల్, ఉప్పలయ్య, పన్నీరు వెంకన్న, సింగారపు దీపక్ పాల్గొన్నారు.

ఉప్పలమ్మ తల్లికి బంగారు బొట్టు బహూకరణ



అమ్మవారికి పూజ చేస్తున్న బాలరాజు



బంగారంతో తయారు చేసిన బొట్టు

జనగామ: పట్టణంలోని రైల్వేస్టేషన్ ఏరియా ఉప్పలమ్మ అమ్మవారికి సోమ బాలరాజు, విజయలక్ష్మి దంపతులు సోమవారం బంగారు ఆభరణంతో తయారు చేసిన బొట్టును బహూకరించారు. ఆలయ ప్రధాన పూజారి వారనాసి పవన్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి బొట్టును అలంకరించిన అనంతరం దంపతులను ఆశీర్వదించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



లింగాలఘణపురం: ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో గ్రామాలు, తద్వారా దేశాన్ని క్లీన్ ఇండియాగా తీర్చిదిద్దాలని టీజీబీ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా టీజీబీ ఆధ్వర్యంలో ఐకేపీ, ఎంపీడీఓ కార్యాలయాల పరిసరాలను శ్రమదానంతో పిచ్చి మొక్కలు తొలగించారు. ఏపీఎం నాగేశ్వర్‌రావు, విడ్స్ ఫైనాన్సియల్ లిటరసీ బీరెల్లి రవివర్మ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నర్మెట: శివాలయ ప్రాంగణంలో బతుకమ్మకు పూజ చేస్తున్న మహిళలు, అయ్యగారు



నర్మెటలో..



తిమ్మంపేటలో..



ఘనంగా సద్దుల బతుకమ్మ

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ప్రజలు సోమవారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మతో అలంకరించి ఆటపాటలు, కోలాటాలతో సద్దుల బతుకమ్మను చెరువులు, కుంటల్లో నిమజ్జనంగా గౌరమ్మను గంగమ్మ చెంతకు చేర్చి పోయిరావమ్మ బతుకమ్మా పోయిరావమ్మ అంటూ భక్తి శ్రద్ధలతో సాగనంపారు. అనంతరం పసుపు, కుంకుమ, పప్పు బెల్లాలతో వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. మహిళలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.



దేవరుప్పలలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మతో యువతి

స్టేషన్‌ఘన్‌పూర్: చెరువు కట్టపై బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రఘునాథపల్లి: వేడుకల వద్ద సీఐ శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, ఎస్సై నరేశ్





బతుకమ్మలతో యువతి, మహిళ, చిన్నారులు



బతుకమ్మతో మాజీ కౌన్సిలర్ జక్కుల అనిత



జనగామ: పాతబీటు బజారులో..



జనగామ: గణేశ్ స్ట్రీట్‌లో..



లింగాలఘణపురం: బతుకమ్మలతో మహిళలు

రఘునాథపల్లిలో..

పాలకుర్తి: ఈరవెన్ను గ్రామంలో..

జనగామ రూరల్: ఎల్లంలలో..

కొడకండ్ల: బతుకమ్మలతో మహిళలు



బచ్చన్నపేటలో ..

బచ్చన్నపేట: కొడవటూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: ఛాగల్లులో..

స్టేషన్‌ఘన్‌పూర్: బతుకమ్మలతో మహిళలు

కొడకండ్ల: మాలకుంటలో..



జనగామ: 17వ వార్డులో..

జనగామ: వెల్దండలో బతుకమ్మతో మహిళలు

జనగామ: శ్రీనగర్ కాలనీలో..

శివునిపల్లి శివాలయంలో ..

తరిగొప్పులలో..



చిల్పూరు: బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు

దేవరుప్పల: నిమజ్జనానికి బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు

జఫర్‌గఢ్: బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు

బండనాగారంలో..



లింగాలఘణపురం: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

జఫర్‌గఢ్ ఉప్పుగల్లులో బతకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు

జనగామ రూరల్: యశ్వంతాపూర్‌లో..

ఇబ్రహీంపూర్‌లో ..

ఇందిరమ్మ రాజ్యంలో సొంతింటి కల సాకారం

కొడకండ్ల: ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. సోమవారం నీలిబండతండా పైలట్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి ప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సునీల్‌రెడ్డి, వెంగల్‌రావు, భిక్షపతి, యాకయ్య, యాకేష్, క్రాంతి, మనోహర్, శ్రీకాంత్, సుమన్, కార్తీక్, రాములు తదితరులు పాల్గొన్నారు.



గృహ ప్రవేశంలో నాయకులు

పహల్గాంలో బతుకమ్మ ఆడిన ఉపాధ్యాయులు



విహారయాత్రలో బాలాజీ పరపతి సంఘం సభ్యులు

జనగామ: దసరా సెలవుల్లో జమ్మూకశ్మీర్ విహారయాత్రకు వెళ్లిన జిల్లాలో బాలాజీ పరపతి సంఘం సభ్యులు సోమవారం పహల్గాంలో సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా సేకరించిన పూలతో సద్దుల బతుకమ్మను పేర్చి తెలంగాణ సంప్రదాయాన్ని జమ్మూకాశ్మీర్ వాసులకు తెలిసేలా స్థానికులతో కలిసి ఆడిపాడారు. ఇటీవల ఉగ్రవాదుల చేతుల్లో అమరులైన మన భారతీయులకు నివాళులర్పించారు. అంతకు ముందు విహారయాత్రలో భాగంగా వైష్ణోదేవి ఆలయం, సోన్ మార్గ్, గుల్మార్గ్, కార్గిల్ పాయింటు, అమర్నాథ్ పాయింట్‌ను సంఘం సభ్యులు సందర్శించి అందమైన ప్రకృతిని తిలకించారు. సుజాత, మంజుల, లలిత, రజనీ, రుక్మిణి పాల్గొన్నారు.

ప్రకృతి పండుగ బతుకమ్మ

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ ప్రజల జీవన విధానంలో నుంచి పుట్టిన ప్రకృతి పండుగ బతుకమ్మ అని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలను సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవతలకు అర్పించే పువ్వులే బతుకమ్మగా పూజలు అందుకోవడం తెలంగాణ ప్రజలకు ప్రకృతి పట్ల ఉన్న ఆరాధనను, కృతజ్ఞత భావనను తెలియచేస్తుందన్నారు. విజయాలను అందించే విజయదశమిని స్వాగతిస్తూ సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని జగన్మాత గౌరీదేవిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

'అభ్యర్థులను గెలిపించుకుంటాం'

బచ్చన్నపేట: అన్ని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని ఆ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండీ ఫిరోజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాటు పడాలని సూచించారు.

ఎన్నికల కోడ్‌తో ఫ్లెక్సీల తొలగింపు

దేవరుప్పుల: స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ నగారాతో జనగామ–సూర్యాపేట రహదారిలో సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా ఏంపీడీఓ తాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికన కోడ్ ప్రారంభమైన నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించకుండా అన్ని రాజకీయ పార్టీలు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మధుకర్, కారోబార్ వెంకట్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



ఫ్లెక్సీలు తొలగిస్తున్న జీపీ సిబ్బంది

విశ్వహిందూ పరిషత్ మండల కమిటీ ఎన్నిక



విశ్వహిందూ పరిషత్ మండల కార్యవర్గం

రఘునాథపల్లి: మండల కేంద్రంలో సోమవారం విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. విశ్వహిందూపరిషత్ జిల్లా నిర్వాహకుడు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ సమక్షంలో కమిటీ నిర్మాణం జరిగింది. మండల అధ్యక్షుడిగా లింగంపల్లి కిషన్‌రావు, కార్యదర్శిగా మరాటి జంపన్న, ప్రభారీగా గాదె సత్యనారాయణ, భజరంగ్ దల్ కల్లెం మోహన్‌లాల్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ నూతన కమిటీ ప్రతి శనివారం మహాదేవస్వామి ఆలయంలో హిందూ ఏక్తా సత్సంగం నిర్వహించాలని సూచించారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దల్, గోరక్ష, దేవాలయ పరిరక్షణ, ధర్మ ప్రసార్, మాతృమండల, దుర్గావాహిని, సత్యంగ్ వంటి విభాగాలతో విశ్వహిందూ పరిషత్ కార్యవర్గాన్ని నిర్మాణం చేసి హిందువుల్లో చైతన్యం తీసుకరావాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లా సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్దన్, మండల ప్రముఖులు రవీందర్, బాలరాజు పాల్గొన్నారు.

దుర్గాదేవికి ప్రత్యేక పూజలు



స్టేషన్‌ఘన్‌పూర్: చండీయాగం చేస్తున్న భక్తులు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంటపాల వద్ద భక్తులు హోమం, అన్నదానం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



లింగాలఘణపురం: పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య తదితరులు



జనగామ: బాలాజీనగర్ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజ చేస్తున్న భక్తులు



జనగామ: సరస్వతీదేవి అలంకరణలో విజయ దుర్గా అమ్మవారు



దేవరుప్పుల: కాల రాత్రి అలంకరణలో చండీమాత



స్టేషన్‌ఘన్‌పూర్: పూజ చేస్తున్న భక్తులు



పాలకుర్తి టౌన్: ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



జనగామ: బతుకమ్మకుంటలో హోమం చేస్తున్న భక్తులు

కాజ్‌వేకు మరమ్మతు చేపట్టాలి

రఘునాథపల్లి: మండలంలోని భానాజీపేట కాజ్‌వే ధ్వంసమై రాకపోకలు నిలిచి పోయాయని, మరమ్మతుకు తగు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ రచ్చ సోమనాథ్ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కాజ్‌వే గత యేడాది క్రితం సగభాగం కొట్టుకుపోయిందని, రివిట్‌మెంట్‌తో తాత్కాలిక మరమ్మతులు చేసినా మళ్లీ వాగు ఉధృతికి ధ్వంసమైందన్నారు. దీంతో రాకపోకలు నిలిచి పోవడంతో ఈ రహదారి గుండా ప్రయాణించే పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. కాజ్‌వేపై రాక పోకలు సాగేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించాడని సోమనాథ్ తెలిపారు.

